

గర్వం మనిషిని ఓటమి వైపు నడిపిస్తుంది

- మహాత్మా గాంధీ

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 76 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (09-01-2022) | పేజీలు : 7

/ janaswaramNEWS / 9642067900





## పంజాబ్ సంఘటన దురదృష్టకరం

**అమరావతి, (జనస్వరం) :** పంజాబ్ రాష్ట్రం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఎదురైన సంఘటనను దురదృష్టకరంగా భావిస్తున్నా నని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. దేశ ప్రధాని ప్రయాణంలో 20 నిమి షాల పాటు ముందుకు వెళ్లలేక రోడ్డుపైనే ఆయన కారు నిలిచిపోయే పరిస్థితి అవాంఛనీ యమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేయడం ప్రజల హక్కే అయినప్పటికీ ప్రధాని భద్రతకు ఇబ్బంది కలిగేలా ఆ నిరసన ఉండరాదని భావిస్తున్నానట్లు తెలిపారు. ఎటు వంటి పరిస్థితులలోనూ ప్రధాన మంత్రి గౌర వానికి భంగకరంగా ఏ పార్టీ ప్రభుత్వమైనా, ఎటువంటి వ్యక్తులైనా ప్రవర్తించరాదన్నారు. ప్రధాన మంత్రిని గౌరవించడం అంటే మన జాతిని, మన దేశాన్ని గౌరవించడమేనని తెలియజేసారు. ఈ దుస్సంఘటన కావాలని చేసినట్లు భావి ఒచడం లేదన్నారు. అయితే ప్రధాన మంత్రి ఇతర రాష్ట్రాలలో పర్యటనకు వచ్చినప్పుడు ప్రోటోకాల్స్‌ను

2

## సంక్షేమం ముసుగులో అభివృద్ధిని మరిచారు

### జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం సంక్షేమం అనే పేరుతో ఒక ముసుగు వేసుకొని అభివృద్ధి కార్యక్రమాలను పక్కన పెట్టేసిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంఛార్జ్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో ఉన్న నిధుల్ని కూడా దోచేసి సర్పంచ్ లకు అభివృద్ధిపై దృష్టి సారించే అవకాశం లేకుండా చేశార న్నారు. గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలను కూడా రానివ్వకుండా చేసి జగన్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర అర్థిక సంక్షోభం సృష్టించిందని తెలిపారు. గుంటూరు జిల్లా, తెనాలిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఈ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టింది. గతంలో మున్సిపాలిటీల్లో, పంచాయ తీల్లో చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకునే వెసులుబాటు ఉండేది. ప్రజల చేత ఎన్ని కైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలకు ఎంతో కొంత సమాజానికి ఉప యోగపడతామన్న ధైర్యం ఉండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. వైసీపీ ప్రభు త్వం ఉన్న చెక్ పవర్ తీసేసింది. నిధులు దుర్వినియోగం చేస్తోంది. 15వ అర్థిక సంఘం నిధులు తిరిగి ప్రభుత్వ ఖజానాకు తీసుకుపోయింది. ఈ పరిస్థితిని జనసేన పార్టీ ఖండిస్తోంది. భవిష్యత్తులో గ్రామ స్థాయిలో అనేక కార్యక్రమాల గురించి ప్రజలు ఎదురు చూస్తున్నారు. తెనాలి పట్టణంలో చూస్తే నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ పూర్తి చేయలేకపోవడం స్పష్టంగా కనబడుతోంది. గ్రామ స్థాయిలో పూర్తి గా తమ పార్టీకి ఉపయోగపడే విధంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. వాస్తవానికి ప్రజలు

2

అక్రమంగా మైనింగ్‌ను అడ్డుకోండి 2

ఎలాంటి ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలి 3

ఫ్లెక్సీలు చింపడం సిగ్గుచేటు 4

దళితుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు 5

## "టికెట్" రాజకీయం వద్దు..

**- టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ కణితి కిరణ్ కుమార్**



టెక్కలి, (జనస్వరం) : శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వినోదం కోసం సినిమా టికెట్ల రేట్ల ను తగ్గించిన ప్రభుత్వం, పండుగలకు సొంతూళ్లకు వెళ్లేవారికి భారం అయ్యేలా ఆర్టీసీ బస్సు ఛార్జీలను ఎందుకు పెంచారో ప్రజలకు వివరణ ఇవ్వాలని జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇంఛార్జ్ కణితి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.

2

## కోవిడ్ వ్యాప్తి మూలంగా జనసేన సమావేశం వాయిదా




**అమరావతి, (జనస్వరం) :** మంగళగిరి రాష్ట్ర కార్యాలయం లో ఆదివారం నిర్వహించాల్సిన జనసేన పార్టీ రాష్ట్ర కార్య వర్గ సమావేశాన్ని వాయిదా వేయడమైనది. కోవిడ్ వ్యాప్తి ఉధృతంగా ఉన్నందున పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ముందు జాగ్రత్తగా పార్టీ సమావేశా న్ని వాయిదా వేశారు. సంక్రాంతి సంబరాలు మొదలయ్యే సమయంలో కరోనా వ్యాప్తి ఉండటం బాధాకరమని చెబు తూ.. కోవిడ్ ప్రోటోకాల్ ప్రకారం జాగ్రత్తలు పాటించాలని, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్కే యూనివర్సిటీలో వర్తకులకు క్యాలండర్లు అందజేత



**అనంతపురం (జనస్వరం) :** ఎస్ కే యూనివర్సిటీలో విద్యార్థులు ఎక్కు వగా తిరిగే ప్రాంతాలలో జనసేన నాయకులు పర్యటించి జనస్వరం క్యాలండర్ ను వర్తకులకు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, అనంతపురం రూరల్ మండల అధ్యక్షులు రామాంజినేయులు, జనసేన భగత్ సింగ్ యూనియన్ లీడర్ హెన్రీక్ పాల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పవన్ కుమార్ మాట్లాడుతూ దేశానికి భవిష్యత్తు విద్యార్థులే ఆయుధమని అందుకే విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతం అయినా ఎస్ కే యూనివర్సిటీలోని టీ స్టాల్,

2

# కాపులకు రాజ్యాధికారం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యం

ఇటీవల వివిధ పార్టీలకు చెందిన కాపు కుల ప్రముఖులు కొందరు హైదరాబాద్‌లో జరిగిన యిష్టాగోష్టి సమావేశంలో కాపు కులస్తుడు ఎవరైనా ముఖ్యమంత్రి పదవి చేబట్టే అవకాశాలను గురించి చర్చించినట్లు తెలిసింది. వివిధ పార్టీలకు చెందిన నేతలు కాపుల ఐకమత్యాన్ని గురించి ఎవరైనా కాపు నాయకుని గురించి ఆలోచించటం విడ్డూరంగా ఉంది. వీరిలో జేడీ లక్ష్మి నారాయణ లాంటి ఒకరిద్దరు మినహా కాస్తో కూస్తో ప్రజల మన్నలను పొందిన వారు లేరు. కొత్త రాజకీయ పార్టీ పెట్టి నడపగలిగిన శక్తి ఉన్నవారు లేరు. వీరిలో కొంతమంది కలిసి రాజకీయ పార్టీని పెడితే కాపులు ఓట్లు చీలిపోయి యితర రాజకీయ పార్టీలు బలపడటానికి ఉపయోగపడుతుంది తప్ప వీరు పెట్టే పార్టీ వీరికున్న కొద్ది పలుకుబడితో రాజకీయాధికారం చేజిక్కునే అవకాశం అసలే లేదు. చిరంజీవికి కాని, పవన్ కళ్యాణ్ గాని రాజ్యాధికారం పొందే అవకాశం లేదన్నది వీరి వాదనగా కనబడుతూ ఉంది. కాపు కులస్తుడు ప్రత్యేక పార్టీ పెట్టి నడుపుతున్నది ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే. కులాల ఐక్యత కావాలనేదీ... జీరో బడ్జెట్టు రాజకీయాలు కావాలనేదీ... ఇతని నినాదం. కాపులు పెద్దన్న పాత్ర వహించి అన్ని కులాలను కూడగట్టి రాజ్యాధికారం వైపు పయనించాలనేది యితన్ని సిద్ధాంతం. ఈ సిద్ధాంతంలో పవన్ కళ్యాణ్ రాజ్యాధికారం పొందగలుగుతాడా అనేది ప్రశ్న. కాపు కులస్తులు ఐక్యతతో నడవగలిగితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని వెళ్లగలిగితేనే ఇది సాధ్యమే అని ఘంటాపథంగా చెప్పగలం. అంతేకాని ప్రతీ కాపువాడు వేరు వేరు పార్టీలలో ఉండి, అవసరం అయితే కాపులు జనసేన మినహా ప్రత్యేక పార్టీ పెట్టి నడవాలనేది కాపులను చీల్చడానికి ఉపయోగపడుతుంది. కాని కాపు వాడు ముఖ్యమంత్రి కాగల పరిస్థితికి మాత్రం దారి తీయదు. జనసేనను కాదని వేరే పార్టీ పెట్టే ఆలోచ





## ఎడిటోరియల్

నలు చేస్తున్న కొందరు కాపు నాయకుల అంతర్యం కాపులకు రాజ్యాధికారం దక్కటం కోసమా? లేక కాపులను చీల్చాలనే వైసీపీ వ్యూహాల్లో భాగమా అనేది ఆలోచించవలసి వస్తున్నది. రాజకీయ లబ్ధి కోరి ఇది వైసీపీ వ్యూహాల్లో భాగమే అనేది చెప్పవలసి వస్తుంది. రాబోయే జనరల్ ఎన్నికలలో ఇలాంటి వ్యూహాలను పన్ని రాజ్యాధికారాన్ని మరోసారి దక్కించుకొనటానికి అధికార పక్షం అనేక ప్రయత్నాలు చేస్తున్నది. వారి వలలో పడక జాగ్రత్త పడితేనే జనసేన నాయకుడు, కాపులు, బడుగు బలహీన వర్గాల ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి గద్దె నెక్కించగలుగుతాము. ఏనాటి నుండో తీరని తోరిక నెరవేరుతుంది. 80 శాతం జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాల జాతకాలు మెరుగవుతాయి. కేవలం 10 శాతం కూడ జనాభా లేని కొద్దిమంది రాజకీయ నాయకుల పెత్తనానికి ముగింపు పలకవచ్చు.

– చేగొండి హరి రామ జోగయ్య శాస్త్రి
కాపు సంక్షేమ సేన

మొదటి పేజీ తరువాయి

## పంజాబ్ సంఘటన దురదృష్టకరం

తు.చ. తప్పకుండా పాటించవలసిన బాధ్యత ఆయా రాష్ట్రాలపైనే ఉంటుంది. ఇది సర్వవిదితమే. మరోసారి ప్రధాన మంత్రికిగానీ, అత్యంత బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారెవరికీ ఇటువంటి పరిస్థితి ఎదురుకాకూడదని కోరుకుంటున్నట్లు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించిన నరేంద్ర మోదీకి గౌరవపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు జనసేనాని తెలిపారు.

## సంక్షేమం ముసుగులో అభివృద్ధిని మరిచారు

ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన సమాచారం ఏ మాత్రం ప్రభుత్వం వద్ద లేదు. నూతన సంవత్సరం వేళ ఈ పరిస్థితులు తొలగిపోయి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాం. ఈ ప్రాంతం వృద్ధి చెందాలనీ, ప్రతి కుటుంబం సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రజా ప్రతినిధులుగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు రాష్ట్రానికీ, దేశానికి ఉపయోగపడే విధంగా ముందుకు వెళ్లాలని, అంకితభావంతో పనిచేయాలని కోరుకుంటున్నామన్నారు.

## “టికెట్” రాజకీయం వద్దు..

శుక్రవారం టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కణితి కిరణ్ మాట్లాడుతూ, పొట్టకూటి కోసం తమ సొంత ఊర్లను, తల్లిదండ్రులను, బంధువర్గాలను వదులు కుని, ఎక్కడో దూరాన ఉన్న ప్రాంతాలకు వలస వెళ్లి, సరైన తిండి లేక, చాలి చాలని జీతాలకు పనుకు చేసుకొని, రూపాయి రూపాయి దాచు కొని ఎప్పుడో సంవత్సరానికి ఒకసారి ఊర్లకు వెళ్లి సొంతవారిని చూసుకొనే వారిని దోచుకునే ప్రక్రియగా ఇలా ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచడంలో ప్రభుత్వ వైఖరి ఏంటో అర్థం కావడం లేదని విమర్శించారు. నిత్యావసర సరుకులు రేట్ల విషయాల్లో, ప్రయాణానికి అందుబాటులో ఉండవలిసిన ఛార్జీల విషయంలో పేదవారికి అందుబాటులో ఉండవలిసిన ఏ ఒక్కదాని మీద అందుబాటు ధరల్ని నిర్ణయించలేని ప్రభుత్వం, సినిమా టికెట్ల మీద మాత్రం ఎందుకు అంత చొరవ తీసుకుంటుందో అర్థం కావడం లేదని, కనీసం వారికైనా తెలిస్తే ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీ సొంత ప్రయోజనాల కోసం మీ దోపిడీలకు ప్రజ లను వారి జీవితాలను బలి చెయ్యొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముడిదాన రాంప్రసాద్, కొత్తూరు హరి, వెంకీ, స్వాధీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కే యూనివర్సిటీలో వర్తకులకు క్యాలండర్లు అందజేత

(మొదటిపేజీ తరువాయి)

సెలూన్ షాప్స్, టిఫెన్ షాప్స్, ఇంటర్నెట్, జిరాక్స్ తదితర షాపులలో జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను తెలియజేసే క్యాలెండర్‌ను వర్తకులకు పంచామన్నారు. రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయాలవైపు కన్నెత్తి చూడల ంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు అవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని, అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహ భాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారన్నారు. రామాంజినేయులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేవిధంగా శ్రమిస్తామన్నారు. హెన్రీక్ పాల్ మాట్లాడుతూ యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు రావాలంటే జనసేనపార్టీతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రతి యేటా జనవరి 1 జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని ఎద్దేవా చేశారు. త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, యువ జనసేన నాయకులు సాకే రవి, జియా ఉల్లా, లోకేశ్, మహేంద్ర, నరేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# అక్రమంగా మైనింగ్‌ను అడ్డుకోండి

**– విశాఖపట్నం గనుల అడిషనల్ డైరెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్**

**పెందుర్తి, (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లా, 88 వార్డ్, పెందుర్తి నియోజకవర్గం, నరవ గ్రామంలో అనధికారికంగా క్వారీ తవ్వకాలు జరుపుతున్నారని విశాఖపట్నం గనుల అడిషనల్ డైరెక్టర్ డీఈవీఎస్ఎన్ రాజు దృష్టి కి స్థానిక జనసేన పార్టీ నాయకులు జనార్ధన శ్రీకాంత్ తీసుకు వెళ్లడం జరిగింది. శ్రీకాంత్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా నరవ గ్రామంలో మైనింగ్‌కి అనుమతి ఇవ్వడం వలన అక్కడ ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల కన్నా ఎక్కువ అవ్వడం వలన పెద్ద చెరువు లాగా గుంతలు ఏర్పడ్డాయని, వర్షాకాలంలో కొండ నుంచి కిందకి రైతులు పంటలు పండిస్తున్న పొలాల్లోకి రాకుండా గుంతల్లో నీరు నిల్వ ఏర్పడం వల్ల రైతులు వ్యవసాయం చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇలా చెరువుల్లో నీరు ఏర్పడడం వలన ఆ యొక్క ప్రాంతంలో మేత కి వెళ్ళిన పశువులు మృత్యువుకు బలవుతున్నాయని, ఆకతాయి యువత కూడా ఆ ప్రదేశంలో ఎక్కువగా సంచరించడం వల్ల ప్రమాదాలు కూడా ఏర్పడే అవకాశం ఉందని, ఇప్పుడు నరవ గ్రామంలో ఎటువంటి తవ్వకాలకు అనుమతులు లేవని కానీ వ్యాపారస్తులు స్థానిక అధికారులను, ప్రభుత్వ ప్రతి నిధులను లోబర్చుకొని ప్రజల్లో మట్టికి డిమాండ్ ఎక్కువగా ఉండడం వలన పాత క్వారీ గుంతల ప్రదేశాల్లోనే మట్టిని తవ్వి 3500/- నుండి 5000/- వరకు ఒక లారీ మట్టిని ప్రజలకు అమ్ముతున్నారని, తక్షణమే స్పందించి ఆ ప్రదేశంలో ఎటువంటి తవ్వకాలు జరపకుండా చూడాలని, 20 సంవత్సరాల నుండి నరవ గ్రామంలో ఏ సర్వేనెంబర్ లో ఎన్ని హెక్టర్స్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అనే వివరాలు ఆర్టీఐ ఆక్ట్ ద్వారా మిమ్మల్ని అడుగుతున్నానని, వీలైనంత త్వరగా ఆ వివరాలను అందజేయాలని కోరారు. అడిషనల్ డైరెక్టర్ వివరణస్తు మాకు పరిమిత స్టాఫ్ ఉండడం వలన అక్రమ తవ్వకాల జరుపుతున్న వారిని పట్టుకోలేక పోతున్నామని, ప్రభుత్వం వారు ఎటువంటి క్వారీ పర్మిషన్ ఇవ్వలేకపోవడం వలన ప్రజలకి మట్టి అవసరం ఎక్కువగా ఉండడం వలన వ్యాపారస్తులు అక్రమంగా ఇలా తవ్వకాలు జరుపుతు ఎక్కువ రేట్లకు మట్టి అమ్ముతున్నారని, కావున ప్రజలు కూడా మాకు సహకరిస్తే ఇటువంటి అక్రమ దారులను పట్టుకోవచ్చని, 30 రోజుల్లో మీరు అడిగిన ఇన్ఫర్మేషన్ ను మీకు అందుబాటులో ఇస్తామని చెప్పారు.



# ఎలాంటి ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- గ్రామగ్రామాన జనసేన జెండా రెపరెపలాడాలి
- జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** గ్రామ గ్రామాన జనసేన జెండా రెపరెపలాడాలనీ, భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. జనసేన ముందు ఏ పార్టీ నిలబడదని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఎన్నికల్లో గెలిచే విధంగా పార్టీని బలోపేతం చేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు ధైర్యం ఇస్తూ, భరోసా కలిగించేలా జనసేన పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పారు. గుంటూరు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండల పరిధిలోని గామాలపాడులో ఏర్పాటు చేసిన జనసేన జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. పార్టీ తరపున విజయం సాధించిన సభ్యులను అభినందించారు. అనంతరం దాచేపల్లిలో కోవిడ్ సమయంలో మృతి చెందిన కార్యకర్తలకు నివాళులు అర్పించారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో జనసైనికులు, వీరమహిళల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలంగా ఉంది. పల్నాడు ప్రాంతంలో వీరమహిళలు, జనసైనికులు ఈ విధంగా ముందుకు రావడమే అందుకు నిదర్శనం. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేద్దాం. ప్రతి కార్యకర్త పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలి. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేస్తూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచనలని ముందుకు తీసుకువెళ్లాలి. జనసేన పార్టీ సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతుoది.? పవన్ కళ్యాణ్ లాంటి మంచి నాయకుడి వల్ల ఎలాంటి ప్రయోజనం కలుగుతుందనే విషయాలను ప్రజలకు వివరించాలి. ఇదే విధంగా ప్రతి గ్రామంలో, మండలంలో పార్టీని ముందుకు తీసుకువెళ్లే మంచి ఫలితాలు వస్తాయి. కరోనా సమయంలో పార్టీ ఎంతో మంది ఆత్మీయులను కోల్పోయింది. అలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు కార్యకర్తలకు అండగా నిలబడడం కోసమే పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఏర్పాటు చేసి దేశంలో మరే పార్టీ ఇవ్వని విధంగా రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ నేతలు బోని పార్వతీ నాయుడు, బిట్రగుంట మల్లిక తదితరులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట నియోజకవర్గంలో
## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** 2022 నూతన సంవత్సరం సందర్భంగా షౌకత్ అలీ అధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తులసి బ్రహ్మం శనివారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన క్యాలండర్ ను ఆవిష్కరించారు. మండల జనసైనికులకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ, నాగులు, ప్రవీణ్, సుమంత్, అజయ్, బాజి, శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

## పోలీసులకు మొక్కలు అందజేత

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** షేక్ షౌకత్ అలీ ఆధ్వర్యంలో జగ్గయ్య పేట నియోజకవర్గం లోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్, పెను గంచిప్రోలు సబ్ ఇనస్పెక్టర్ హరిప్రసాద్‌కి జనసేన తరపున మండల అధ్యక్షుడు తులసి బ్రహ్మం, పెనుగంచిప్రోలు అధ్య క్షులు తూనిక పాటి శివ, వారి జనసైనికులు, జగ్గయ్యపేట జనసైనికులు షేక్ నాగుల్‌మీరా, కుమ్మరి హరీష్, సూరం సుధీర్, భూక్య హరీష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మొక్కలను అందజేశారు.

## ఫించన్ రాని అవ్వతాతలకు ప్రతి నెలా పెన్షన్

**అనంతపురం, (జనస్వరం) :** బాలసముద్రం పంచాయితీలో కొంత మంది వృద్ధులకు పెన్షన్ రావట్లేదని జనసేన పార్టీ తరపున గెలిచిన ఎంపీటీసీ అమర్ కార్తికేయ దృష్టికి వచ్చింది. కార్తికేయ పంచాయితీలో పరిధిలో పర్యటించి పెన్షన్ రాని వృద్ధులను గుర్తించారు. వారికి పెన్షన్ రావట్లేదని సచివాలయంలో అధికారులను ఆరా తీశారు. అధికారులు వివిధ కారణాలు చెప్పి మభ్యపెట్టారు. ఆయన మాట్లాడుతూ ఆ వృద్ధులకు పెన్షన్ తానే ప్రతి నెలా ఇస్తానని హామీ ఇచ్చారు. ఇలాగైనా వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి రావాలని అధికారులను హెచ్చరించారు. జన సేన గెలిస్తే న్యాయం చేస్తామని, ఓడిపోతే సహాయం చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఆ వృద్ధులకు కాస్తా ఊరటనిచ్చేలా నెలకు 310 రూపాయలు జనసేన తరపున పెన్షన్ అందిస్తున్నామన్నారు.

## వల్లూరు సర్పంచ్ పై దాడి అమానుషం

**మండపేట, (జనస్వరం) :** వల్లూరు గ్రామంలో శనివారం పెన్షన్ పంపిణీ చేశారు. ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వం వారు పంచాయితీలో కాకుండా ఊరి బయట పంపిణీ చేస్తుంటే, ఇదేమి న్యాయమని వల్లూరు జనసేనపార్టీ దళిత సర్పంచ్ దాసి మీనా కుమారి ప్రశ్నించగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, వారి అనుచరులు మా ఇష్టం వచ్చినట్లు ఇచ్చుకుంటామని ఎవడేం చేస్తాడో చూస్తామని దుర్భలాడి, దాడికి పాల్పడ్డారు. ఎమ్మెల్సీ తోటత్రిమూర్తులు, వారి అనుచరులను నిలదీయగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, వారిపై దాడికి పాల్పడ్డారని, 8గంటలకు కేసు నమోదు చేయడానికి వెళితే, అర్ధరాత్రి 2 అయినా న్యాయం జరగలేదు. పోలీసులు కేసు నమోదు చేయడం లేదు. ఇదేనా ప్రభుత్వానికి దళితుల పట్ల ఉన్న ప్రేమ? అని ప్రశ్నించారు.

# తోకవలస గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి

- లేనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- అరకు జనసేన నాయకులు



**అరకు (జనస్వరం) :** నియోజకవర్గం సిరాగం పంచాయతీ తోకవలస గ్రామంలో కొళాయి పాడైపోయింది. తాగడానికి మంచి నీరు లేక బురద గడ్డలో మట్టి తవ్వి నీరు తీసుకెళ్తున్న తోకవలస గ్రామ మహిళలు. ఈ విషయం జనసేనపార్టీ నాయకుల దృష్టికి రావడంతో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలతో కలిసి గ్రామంలో నుంచి బురద గడ్డవరకు మట్టి తవ్వి నీరు మోస్తున్న మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలు వింటూ ఆ గ్రామ మహిళలతో మాట్లాడుతూ శీతాకాలంలో మంచి నీటి సమస్య ఉందంటే ఎండాకాలంలో చుక్క మంచి నీరు కూడా ఉండదని వాపోయారు. సచివాలయంలో పిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అధికారులకు, నాయకులకు చెప్పినా ఎవరు స్పందించడం లేదన్నారు. మంచి నీరు కోసం రోజు అరా కిలోమీటరు దూరం వచ్చి తిప్పలు పడుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు మంచి నీటి కోసం కోట్లు ఖర్చుపెడుతున్నాం అంటున్నారు కానీ నియోజకవర్గంలో మంచి నీటి సమస్య ఉన్న గ్రామాలు చాలా ఉన్నాయి. పల్లెల్లో మంచి నీటి సదుపాయం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ ఖాళీ బిందెలతో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు కొనెడి లక్ష్మణ్ రావు, అరకు వెలి మండల నాయకులు అల్లంగి రామ కృష్ణ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# నాలోస్వరం

## జనవరి జాజ్ (లెస్) క్యాలండర్

### అన్న వస్తున్నాడు
### మంచి రోజులు వస్తున్నాయి అన్నారు

అధికారంలోకి వస్తే 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ అని నినదించి అధికారంలోకి వచ్చాక 3 జాబ్ క్యాలెండర్ల కాలంలో ఒక్క జాబు ఇవ్వలేదు. చెప్పిన మాట ప్రకారం ప్రతి ఏటా జనవరి నెల జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామో అని నిరుద్యోగుల దీర్ఘ కాల నిరీక్షణకు తెర దించుతూ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత 2021 జూన్ లో "జగనన్న ఉద్యోగ విప్లవం" అంటూ జాబ్ లెస్ క్యాలెండర్ ను విడుదల చేశారు. లక్షల మంది సమర్థులైన నిరుద్యోగ యువత తమ ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఎదురు చూస్తుంటే 36 పోస్టులు ప్రకటించి చేతులు దులిపేసుకున్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామంటూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తమ ఖాతాలో వేసుకుని, 51 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసుకొని, కొత్తగా ఉద్యోగాలు కల్పించినట్లు ప్రకటనలు గుప్పించారు. గౌరవ వేతన గ్రామ వాలంటీర్ లను కూడా ప్రభుత్వ ఉద్యోగాల్లో కలిపేసుకొని కల్పితపు ఉద్యోగాలను మసిపూసి మారేడు కాయ చేసినట్టు లెక్క చెపుతున్నారు. రాష్ట్రంలోని ప్రతిభా వంతులైన నిరుద్యోగ యువతను మోసం చేశారు.

అమ్మ ఒడి, నాడు నేడు వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నూతన విద్యా విధానానికి అనుగుణంగా మార్పులు తీసుకొస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు. 25 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న ఏటా మెగా డీఎస్సీ దాని ఊసే ఎత్తడం లేదు. ముక్కుతూ, మూలుగుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేసినప్పటికీ ఉచితాల ఉచ్చులో పడే యువత కాదు ఉన్నత చదువులు చదివి పరీక్షలు రాసి తమ ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో ఎదురుచూస్తున్న లక్షలాది యువత అవకాశాల కోసం ఎదురు చూస్తుంటే ఊహకు అందని 36 పోస్టులు ప్రకటించి చేతులు దులిపేసుకున్నారు, అటు ప్రభుత్వం గానీ ఇటు నిరుద్యోగులు కానీ తేల్చుకోలేని స్థితిలో ఉండాల్సి వచ్చింది. లక్షల ఉద్యోగాల పేరుతో ఓట్లు దండుకొని బూటకపు మాటలలో నిరుద్యోగ యువతను మోసం చేసారు. ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలపై అక్రమ అరెస్టులు చేసిన నిరంకుశ పాలనతో యువత విసిగిపోయారు.

కుటుంబానికి దూరంగా, ఆర్థికంగా భారంగా ఉన్నా కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్న ఎంతో మంది నిరుద్యోగులను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసింది. జనవరి వస్తుంది, పోతుంది కానీ జాబ్ క్యాలెండర్ జాడ ఉండట్లేదు. నిరుద్యోగులు తమ కష్టాల కడలిని మాత్రం దాటలేక పోతున్నారు ఎన్నికలప్పుడు అన్న వస్తే యువతకు జాబ్ ఇస్తా అని ఇప్పుడు అధికారం వచ్చాక రాజకీయ నిరుద్యోగులకు రాత్రికి రాత్రి జీవో లు ఇచ్చుకుంటూ సలహాదారులుగా ఉద్యోగాలు ఇచ్చుకుంటున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలకోసం లక్షల మంది సమర్థులైన నిరుద్యోగ యువత తమ ప్రయత్నాలు చేస్తుంటే మాట ఇచ్చి మరిచి మడిమ తిప్పుతూ పస లేని ప్రకటనలు చేస్తున్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుని ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ఏమైపోయింది? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ ఎప్పుడు చేస్తారు?

ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చలు, ప్రకటించిన 11వ పి ఆర్ సి 23.29% ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ వర్గాలకు తీవ్ర నిరాశ కలిగించాయి. 1-7-2018 నాటికే 54% ఫిట్ మెంట్ ఇవ్వవలసి ఉండగా 1-4-20 నుండి మానిటర్ బెనిఫిట్ మాత్రమే ప్రకటించారు, CPS ప్రస్తావన లేదు, HRA, DA పై ఎలాంటి వివరణ లేదు. ఓవైపు రిటైర్మెంట్ 2 సంవత్సరాలు పెంచుతూ చేసిన ప్రకటన నిరుద్యోగుల ఆశలను నిలువునా ముంచేసినట్లయింది. అభివృద్ధి కోసం అంటూ అప్పులు చేస్తూ, ఆదాయం కోసం ప్రజల ఆస్తులను తాకట్టు పెడుతున్నారు. ప్రతిభావంతులైన భావి యువతరం పట్ల నిర్లక్ష్యం తప్పు యువత పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, యువత దారి తప్పితే భారీ మూల్యం భావి తరాలకే.

– కృప, జ్యోతి, రేణు

## ఫ్లెక్సీలు చింపడం సిగ్గుచేటు

### - జనసేన నాయకులు తోట ఓబులేష్



**అనంతపురం (జనస్వరం) :** సింగనమల నియోజకవర్గం కేంద్రంలో మండల కన్వీనర్ అయినటువంటి తోట ఓబులేష్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు అల్లరి మూకలు చింపేశారు. ఈ విషయమై సింగనమల పోలీస్ స్టేషన్ లో అక్కడ ఉన్న పోలీస్ అధికారికి రాతపూర్వకమైన ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ నాయకులు సాకే మురళీకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున ఈ ఘటనకు కారణమైనబాధ్యులను వెంటనే శిక్షించాలని, అలాగే అధికారం శాశ్వతం కాదని తెలియజేశారు. ఈ విషయమై పోలీసు వారు చర్యలు తీసుకోకపోతే జనసేన పార్టీ తరఫున పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, కిరణ్, పెద్దిరాజు, సంజీవ ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దామోదర సంజీవయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

### - కలెక్టర్ కు వినతి



**అనంతపురం (జనస్వరం) :** జనసేన పార్టీ శింగనమల నియోజకవర్గ నాయకులు సాకే మురళి క్రిష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయంతో జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ ఆదేశాల మేరకు కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందించారు. శింగనమల జనసేనపార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ కుమారి నాగలక్ష్మి సెల్వరాజన్ కి, ఆంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రి, కేంద్రంలో వివిధ మంత్రి పదవులు అనుభవించి, పూరిగుడిసెలో బ్రతికిన నిజాయితీ ఉన్న నేత కీ శే దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహం బుక్కరాయదముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, బుక్కరాయదముద్రం జనసేన మండల కన్వీనర్ ఎర్రిస్వామి, శింగనమల మండల కన్వీనర్ తోట ఓబీలేశు, మోహన్ కిరణ్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**గురుజాల, (జనస్వరం) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గురజాల పట్టణానికి చెందిన అన్వర్ మరణించారు. వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేల రూపా యల ఆర్థిక సాయంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు, జనసేన నాయకు లు ప్రసాద్, అజీస్, కళ్యాణ్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా అంకారావు మాట్లాడుతూ ఇంట్లో పెద్ద వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం పడే బాధ మాటల్లో చెప్పలేమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో, మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందజేశారు. పార్టీలకతీతంగా వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక సేవ చేయడం మా బాధ్యత అని, దానికి స్ఫూర్తి మా అధినేత పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, చందు, నాగేంద్రబాబు, హరి, అశోక్ సుధాకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణంలో వినూత కోటా పర్యటన



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని మంచినీళ్ళ గుంట, ఇందిరా కాలనీలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రింది సమస్యలు ప్రజలు వినుత దృష్టికి తీసుకు వచ్చారు.

1. ప్రధానంగా మంచినీళ్ళ గుంట కాలనీలో బాగున్న సీసీ రోడ్డును 3 ఇంచ్ ల మంచినీటి పైప్ కోసం 10 అడుగుల సీసీ రోడ్ ను ధ్వంసం చేశారని నెలలు గడుస్తున్నా రోడ్ బాగు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వినుత దృష్టికి తీసుకుని వచ్చారు.

2. ప్రధానంగా నిత్యావసర వస్తువులు ధరలు అమాంతం పెరిగి సామాన్యుడు బతకాలని పరిస్థితిలో ఉంటే ఈ ముఖ్యమంత్రి పేద ప్రజలకు అందుబాటులో సినిమా టికెట్ అందిస్తానని చెప్పడం ఓట్లు వేసినందుకు మాకు తగిన శాస్తి చేశాడని వాపోయారు. పేదలకి అందుబాటులోకి తేవాల్సింది నిత్యావసర వస్తువులు, సినిమా టికెట్లు కాదన్నారు.

3. అనేక సంవత్సరాలుగా ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇంటి పట్టాలు ఇంత వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇస్తామని మాట ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారని, ఈ ముఖ్యమంత్రి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు ఇస్తున్నాడు కానీ, మేము నివసిస్తున్న ఇళ్ళకి పట్టాలు ఇవ్వమంటే ఇవ్వడం లేదని తెలియజేశారు.

4. మంచినీళ్ళ గుంట, ఇందిరా కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంటూ నెలల కొద్దీ మునిసిపాలిటీ వారు పారిశుధ్య పనులు చెయ్యడం లేదని తెలియజేశారు.

5. మంచినీళ్ళ గుంట దగ్గర ఉన్న పార్క్ ఎలాంటి మెయిన్టనన్స్ లేకుండా ప్రస్తుతం అడవిలా, కొలనులా ఉందని తెలియజేశారు. ప్రజల సమస్యలను మునిసిపల్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేలా జనసేన పార్టీ ప్రజల కోసం పోరాడుతుందని వినుత ప్రజలకు బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు భవాని శంకర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు రాఘవయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్, రేణిగుంట మండల అధ్యక్షులు మునికుమార్ రెడ్డి, నాయకులు ప్రమోద్, మణికంఠ, సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్డాయిపుట్టుగ గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరణ



**ఇచ్చాపురం, (జనస్వరం) :** నియోజకవర్గంలో కవిటి మండలం, బడ్డాయిపుట్టుగ గ్రామంలో ఎర్ర భగవాన్ సునీత దంపతులు తమ సొంత స్థలంలో స్థాపించిన జనసేన జెండాను, ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీలు దుర్యోధన రెడ్డి, బైపల్లి ఈశ్వర్, మత్స్యకార వికాస విభాగం సెక్రటరీ హరి బెహర, వీర మహిళలు మరియు జనసైనికులంతా కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను గ్రామా, గ్రామానా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అరకు వారపు సంతలో నిలువు దోపిడీని ప్రభుత్వం తక్షణం అరికట్టాలి : సాయిబాబా



**అరకు, (జనస్వరం) :** అనంతగిరి మండల కేంద్రంలో గల సోమవారం సంతలో గిరిజనులకు జరుగుతున్న నిలువు దోపిడీని ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని జనసేన పార్టీ జనసేన నాయకులు సాయిబాబా, దురియా, సన్యాసిరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతలో నకిలీ వస్తువుల జోరు మరింత పెరుగుతుందని దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వ సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ వారపు సంతలో గిరిజనులకు జరుగుతున్న నిలువు దోపిడీ వెలికితీసే భాగంగానే సోమవారం ఉదయం వారపు సంతలో సందర్శించారు. అనంతరం నకిలీ వస్తువులను నిలుపుదల చేయాలని వ్యాపారస్తులకు సూచించడం జరిగింది. దీనికి ముందుగాను నకిలీ వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు రాజు, కొండ తదితరులు పాల్గొన్నారు.

## చదలవాడ సంఘటనలో ప్రకాశం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన మార్కాపురం జనసేన నాయకులు

**మార్కాపురం, (జనస్వరం) :** చదలవాడ సంఘటనలో నాగులుప్పలపాడు ఎస్ఐ మీద ప్రకాశం జిల్లా ఎస్పీకి జనసేన పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మీడియాతో మాట్లాడుతూ సంత నూతనపాడు నియోజకవర్గంలో నాగులుప్పలపాడు మండలంలోని చదలవాడ గ్రామంలో డిసెంబర్ 31 వ తేదీ రాత్రి 10 సమయంలో జనసేన పార్టీ ఎంపీటీసీ సభ్యుడు పమిడిముక్కల శివకృష్ణ కుటుంబ సభ్యులకు అనారోగ్యంగా ఉండటంతో పరామర్శకు వెళ్ళిన పెండ్యాల కోటేశ్వరరావు, భూపతి మురళి మోహన్ తిరిగి వచ్చే సమయములో దగ్గర్లో గల టీ దుకాణం వద్ద టీ సేవిస్తు ఉండగా, నాగులుప్పలపాడు ఎస్ఐ శశికుమార్ వచ్చి అసభ్యంగా మాట్లాడి, విచక్షణ రహితంగా కొట్టడంతో పాటు టీ దుకాణంలో వస్తువులు కూడా చెల్లాచెదురుగా పడివేసి టీ దుకాణం నడిపే మహిళ మీద కూడా లాఠీ చార్జి చేసి మహిళను గాయపరిచిన సదరు ఎస్ఐ ను విధులు నుంచి తప్పించి శాఖ పరమైన చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్



ని కోరారు. అలా చేయని పక్షంలో రాష్ట్ర స్థాయి నాయకులతో కలసి ప్రకాశం జిల్లా ఎస్పీ ఆఫీసు ఎదుట ధర్నా, ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

## మత్స్యకారులు చేపట్టిన నిరసన దీక్షకు జనసేన పార్టీ రాష్ట్ర మత్స్య వికాస్ విభాగం సంఘీభావం



**విశాఖపట్నం, (జనస్వరం) :** హెటిరో వేసిన పైప్ లైన్‌కి వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న నిరసనలకు జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర మత్స్య వికాస్ విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, జనసేన రాష్ట్ర మత్స్య వికాస్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్, జనసేన రాష్ట్ర మత్స్య వికాస్ విభాగం కార్యదర్శులు కే.సత్య నారాయణ, టీ. శేఖర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సముద్రమును నమ్ముకున్న మత్స్యకారులు బ్రతుకులు ప్రభుత్వాలకు చులకనై పోయిందని మత్స్యకారుల సమస్యలు తీర్చే నాయకులు కరువయ్యారని విమర్శించారు. అనుమతులు లేకుండా వేసిన పైప్ లైన్లు వెంటనే తొలగించి మత్స్యకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 38 రోజుల నుండి మత్స్యకారులు చేస్తున్న ప్రభుత్వ తరపున సమస్య పరిష్కారం చేసే ఎమ్మెల్యే కూడా పరామర్శించి వెళ్ళి పోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. మీ సమస్యను 3 లేదా 4 రోజులలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని, ఈ విషయంపై చర్చించిన తరువాత పవన్ కళ్యాణ్ కూడా స్పందిస్తారని తెలియజేశారు. మత్స్యకార నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ఈ సమస్య మీద కలుస్తామంటే అప్పాయింట్మెంట్ తీసుకొని, మీ సమక్షంలో ఈ విషయం మీద చర్చించే విధంగా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సమస్యల మీద వెంటనే స్పందించి పరిష్కారం చూపించాలని తెలియజేశారు. జీవనోపాధి లేకుండా ఎన్ని రోజులు మత్స్యకారులు నిరసనలు చేయాలని వారి కుటుంబ సభ్యుల పోషణకు బాధ్యత ఎవరిదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం కల్పించుకొని మత్స్యకారులు చేస్తున్న నిరసనలకు పరిష్కారం చూపి వాళ్ళు యదావిధిగా వేటకుపోయి కుటుంబాలను పోషించుకునే అవకాశం కల్పించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే పైప్ లైన్లు వెంటనే తొలగించి పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరియ్య, ఆంధ్ర మత్స్యకార జేఏసీ ఉపాధ్యక్షులు మేరిగి కొర్లయ్య, సీపీఎం కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర విద్యార్థి ప్రధాన కార్యదర్శి వాసిపిల్లి నూకరజు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గాయపడిన జనసైనికుడిని ఆర్థిక సహాయం అందజేత ఆదుకున్న రాష్ట్ర సమన్వయ కార్యదర్శి భవాని రవికుమార్



**అనంతపురం (జనస్వరం) :** ఉరవకొండ మండల పరిధిలోని అమిద్యాల గ్రామంలోని అనిల్ అనే వ్యక్తి 6 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుటుంబం మొత్తం రోడ్డున పడింది. కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన జనసైనికుడు అజయ్ ఈ సమస్యను సామాజిక మధ్యమాలలో విస్తృతంగా ప్రచారం చేసి జిల్లా నాయకులకు తెలిపారు. వెంటనే స్పందించిన జనసేన పార్టీ రాష్ట్ర సమన్వయ కార్యదర్శి భవాని రవికుమార్ గత నెల అమిద్యాల గ్రామానికి వచ్చి బాధితుడిని పరామర్శించి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి నెలా పది వేల రూపాయలు చొప్పున సంవత్సరం పాటు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఉరవకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బోయ చంద్రశేఖర్ చేతుల మీదుగా బాధితుడికి పది వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హుసేన్, చోటు, ఉరవకొండ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు

**- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకు డిమాండ్**



**కపిలేశ్వరపురం (జనస్వరం) :** మండలంలోని వల్లూరులో పింఛన్లు పంపిణీ సమయంలో సర్పంచ్ దాసి మీనా కుమారిని దళిత మహిళ అని చూడకుండా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, వారి అనుచరులు దుర్భాషలాడి, దాడికి పాల్పడ్డారని జనసేన పార్టీ జిల్లా ఇంఛార్జిలు జిల్లా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు అందజేశారు. తక్షణమే సర్పంచ్ ఫిర్యాదుపై స్పందించి ఎమ్మెల్సీ తోటతో పాటు రుద్రయ్య చౌదరి, సతీష్ ఇతరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మీరు చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, అమలాపురం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్, పెద్దాపురం ఇంచార్జ్ తుమ్మల బాబు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### మాడుగుల నియోజకవర్గంలో

## "పల్లె పల్లెకు - జనసేన"

**మాడుగుల, (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ ఆధ్వర్యంలో మొదలుపెట్టిన పల్లె పల్లెకి జనసేన కార్యక్రమం శుక్రవారం 9వ రోజుకి చేరి ప్రతి పల్లెలో అశేష ప్రజాదరణ పొందుతుంది. 9వ రోజు పల్లె పల్లెకి జనసేన కార్యక్రమం దేవరపల్లి మండలం బొడ్డపాడు గ్రామంలో నిర్వహించారు. ప్రతి పల్లెలో ప్రభుత్వ వైఫల్యాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు అర్హులు అయ్యి ఉండి కూడా ప్రభుత్వ పథకాలు అందని వారి అందరిని కలిసి వారి వారి సమస్యలను తెలుసుకుని అతి త్వరలో మీ అందరి పట్ల ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుని న్యాయం చేయకుంటే ఉపేక్షించేది లేదని గుమ్మడి శ్రీరామ్ ప్రభుతాన్ని హెచ్చరించారు. అంతే కాకుండా సినిమా టికెట్లు మీద పెట్టిన శ్రద్ధ కాస్త ప్రజల నిత్యావసరాలు పెరుగుదల మీద దృష్టి పెట్టాలని జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఒమిక్రాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జనసేన మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్**



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** భారతదేశంలో రోజు రోజుకు పెరుగు తున్న ఒమిక్రాన్ కేసులపై ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ అధికారులు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకో వాలని జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ నాలుగైదు రోజుల్లోనే ఒమిక్రాన్ కేసుల సంఖ్య భారీగా పెరిగిందని ఒమిక్రాన్ వైరస్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉం దని, దీనికి తోడు ఎమ్మిగనూరు నియోజకవర్గం నందు ఎక్కువ శాతం ప్రజలు కరోనా నిబంధనలను పక్కన పెట్టి మాస్కులు ధరించకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నారని, ఇలా చేయడం వల్ల వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



**ముమ్మిడివరం, (జనస్వరం) :** నియోజకవర్గంలో, తాళ్లరేవు మండలం, జార్జిపేట పంచాయితీ, ఎంఎల్ కె. నగర్ లో రాష్ట్ర జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంఛార్జ్ పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ యువకులు, ఆటోరిక్షా కార్మికులు, మహిళలు జనసేన పార్టీలోకి 100 మందికి పైగా చేరారు. వీరందరూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పితాని బాలకృష్ణ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం "సావిత్రిబాయి పూలే"

**- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్**



**విజయవాడ, (జనస్వరం) :** సావిత్రిబాయి పూలే 191వ జయంతి వేడుకలను నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోతిన మహేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు నిలువెత్తు రూపమని, భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారని, మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రి బాయి పూలే అని, మహిళలు చదువుకోవాలని పరితపించే మహిళని, బాల్య వివాహాలను అడ్డుకున్న మహిళని, కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించారని 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమెనని, దళితుల, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి గన్ని రాము, జనసేన నాయకులు శివ, గరికపాటి ఆంజనేయులు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల రిలే నిరాహారదీక్షకు జనసేన సంఘీభావం



**గోకవరం, (జనస్వరం) :** తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, గోకవరం గ్రామంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు జరుగుతున్న విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుల దుర్గేష్ తో పాటు జగ్గంపేట నియోజకవర్గ ఇంఛార్జ్ పాపాటంశెట్టి సూర్యచంద్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### తూర్పుగోదావరి జిల్లా జనసేన నాయకులు డిమాండ్



**తూర్పుగోదావరి, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ నాయకులు విస్తృత స్థాయి సమావేశం రామచంద్రపురం లైన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో నూతనంగా మండల కమిటీలు ఏర్పాటులో భాగంగా అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మండల అధ్యక్షులను జిల్లా కార్యవర్గానికి రాష్ట్ర కార్యవర్గానికి పరిచయం చేశారు. అనంతరం ఇటీవల మండపేట నియోజకవర్గం వల్లూరు గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కేసును తప్పుదారి పట్టించే విధంగా సర్పంచ్ ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా పోలీసులు తప్పుడు పిర్యాదు సృష్టించి వేరే కేసు నమోదు చేసి సరికొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. తక్షణమే మీనాకుమారి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ లీలాకృష్ణపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలనే డిమాండ్ తో స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం వల్లూరు గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ కు న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు, పీఏసీ సభ్యులు ముత్తాశశిధర్, పితాని బాలకృష్ణ, మేడా గురుదత్తా ప్రసాద్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ నియోజకవర్గ ఇంఛార్జిలు, జనసేనపార్టీ నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ జెండా స్థూపాన్ని స్థాపన



**విశాఖపట్నం, (జనస్వరం) :** రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో గెద్దం బుజ్జి ఆదేశాల మేరకు జనసేన పార్టీ జెండా స్తూపం స్థాపించారు. అలాగే జనసేన గ్రామ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటవురట్ల మండలంలో గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలంగా ఉందని రామచంద్రపురం గ్రామం జనసైనికులు ఈ విధంగా ముందుకు రావడమే అందుకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పార్టీ సిద్ధాంతాలు ఆశయాలను ముందుకు తీసుకెళ్తారని గ్రామ అధ్యక్షులు ఉగ్గిన రాము, మరియు బాలేపల్లి ఏసుబాబు, బద్రి రామచంద్రపురం గ్రామ జనసైనికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ (లింగాపురం), లోవరాజు (K.వెంకటాపురం), నాగేశ్వరావు (కొడవటిపూడి), రవికుమార్ (సుంకపూర్) వివిధ గ్రామాలకు చెందిన జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన గుడివాడ పట్టణ జనసేనపార్టీ నాయకులు

**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ బస్టాండ్ బయట డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడటంతో ఆ సమస్యని గుడివాడ పట్టణ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కి జనసేన పార్టీ తరపున వినతి పత్రం ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి డ్రైన్‌లో ఉన్న చెత్త చెదారం మున్సిపల్ కార్మికుల ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ ఈ సమస్యలు పరిష్కరించిన గుడివాడ పట్టణ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కి మున్సిపల్ కార్మికులకు జనసేన పార్టీ తరపున గుడివాడ పట్టణ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గుడివాడ పట్టణంలో ప్రతివారు పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఎక్కడ సమస్య వచ్చినా ఆ సమస్యను ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తే ఆ సమస్యలు పరిష్కరిస్తారని. మనకెందుకు అనుకుంటే గుడివాడ పట్టణ అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రశ్నించేవాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అవుతుందని, ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి సమస్యల మీద పోరాడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, చరణ్, జగదీష్, కార్తీక్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ కరీం, మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## జనసేన నాయకులు అక్రమ అరెస్టులు



**భద్రాద్రి కొత్తగూడెం, (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్ర జనసేనపార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శ్రీ రామ్ తాళ్ళూరి ఆదేశాల మేరకు, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగ అధ్యక్షులు దేగల రాముల సూచనల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచ పట్టణంలో నలుగురి మృతికి కారణంగా భావిస్తున్న అనుమానితుడు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవ్ ను విచారించి కఠినంగా శిక్షించాలని జనసేన నిరసన తెలియజేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న జనసేన నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యువజన విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బాకి సునీల్, యువజన విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ మైలవరపు మణికంఠ, యువజన విభాగం సెక్రెటరీ గరిక రాంబాబు, యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గుండ్ల పవన్ కళ్యాణ్, జనసైనికులు బానాల శ్రీకాంత్, బ్రహ్మం, గొల్లపల్లి రాంబాబు, కొండదేవా ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగం కార్య నిర్వహణ మెంబర్ కొడిమే వంశీ, గొల్ల వీరభద్రం, ములకలపల్లి మండల జనసేన నాయకులు తాటికొండ ప్రవీణ్ కుమార్, పాడిచేటి చిన్నారావు చామర్తి సుధాకర్, కందుకూరి వినీత్, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు తలారి రాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి నిరసనగా ర్యాలీ



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా గిరిజన జేఏసీ పిలుపు మేరకు కురుపాంలో ఇద్దరు మైనర్ బాలికలపై, డిప్యూటీ సీఎం, గిరిజనశాఖ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి ముఖ్య అనుచరుడు రాంబాబు అనే వైసీపీ కార్యకర్త చేసిన అత్యాచారానికి నిరసనగా జరిగిన ర్యాలీలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు, కురుపాం నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కామాంధుడిని కఠినంగా శిక్షించి, బాధిత బాలికలకు తక్షణమే న్యాయం చేయాలని, వారి చదువుకు కావలసిన మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే భరించి, చదువు అనంతరం ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా హామీ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం నాయకులు వంశీ, గౌరీ శంకర్, శ్రీరామ్, ఉపేంద్ర, గోవిందమ్మ, గంగాధర్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రానా టాటాని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్

**విజయవాడ, (జనస్వరం) :** విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రానా టాటాని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంతి రానా టాటా చెడ్డి గ్యాంగ్ ను వేగంగా పట్టుకున్నందుకు, గంజాయి ముఠాలను పట్టుకొని మత్తుమందులకు బానిసలు కాకుండా వారికి కౌన్సిలింగ్ ఇస్తూ వారి జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపి, మద్యం దుకాణాల ముందు విచ్చలవిడిగా తాగుతూ ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న అంశంపై కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు



వెన్న. శివశంకర్, ప్రధాన కార్యదర్శి యన్నమనేని. కృష్ణ, పొలిశెట్టి శివ పాల్గొన్నారు.

# లివిటి ఫుట్ గ్రామంలో పాఠశాల భవనం మంజూరు చేయాలి?



**అరకు పార్లమెంట్ జనసేనపార్టీ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు**

**అరకు, (జనస్వరం) :** నియోజకవర్గంలో డుంబ్రిగుడా మండలంలో గల పోతాంగి పంచాయితీ లివిటి ఫుట్ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు మాదాల శ్రీరాములు పర్యటించడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ నాడు నేడు కింద ఇచ్చిన బిల్డింగ్ స్కూల్ బిల్డింగ్ ఉన్న చోట కాకుండా ఇలాంటి గ్రామాల్లో నాడు నేడు బిల్డింగ్ ఇచ్చి ఉంటే ప్రయోజనం ఉండేది అని అన్నారు. డుంబ్రిగుడా మండలా కేంద్రానికి కొద్ది దూరంలో గ్రామం ఉన్న ఆ గ్రామంలో పాఠశాల భవనం లేక పిల్లలు నేల మీద కూర్చొని చదువుకుంటున్నారు. బ్లాక్ బోర్డు లేక రేకులో ABCD లు, అఆలు నేర్పిస్తున్నారు. మట్టితో గోడ నిర్మించి రేకుల షెడ్డులో చదువు చెప్తున్నారు. ఏ క్షణంలో షెడ్డు కూలిపోతుందో తెలియదు. భయం భయంగా పిల్లల తల్లితండ్రులు పిల్లలకు బడికి పంపుతున్నారని అన్నారు. స్కూల్, మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయాలు లేవన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ITDA PO స్పందించి వెంటనె లివిటిఫుట్ గ్రామంలో పాఠశాల భవనం ఏర్పాటు చేయాలని వారు విద్యశాఖ అధికారులమీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు డుంబ్రిగుడా ZPTC అభ్యర్థి కొనెడి చిన బాబు, అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు కొనెడి లక్ష్మణ్ రావు, డుంబ్రిగుడా మండల నాయకులు బంగురు రామదాసు, అల్లంగి రామకృష్ణ, సోబోయి రాజు పాల్గొన్నారు.

## శ్యామ్ క్రెగ్ పిస్టన్స్ & రింగ్స్ ప్లాంట్ 2 పరిశ్రమ కార్మికుల నిరాహారదీక్షకు జనసేన మద్దతు



**రణస్థలం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడి భీమవరం పంచాయతీలో గల శ్యామ్ క్రెగ్ పిస్టన్స్ & రింగ్స్ ప్లాంట్ 2 పరిశ్రమ కార్మికులు చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షకు జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్, భూపతి అర్జున, రామకృష్ణ, శ్రీనివాస్, రాజు, సునీల్, చిన్న మరియు జనసేన కార్యకర్తలు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ యాజమాన్యం వారు ఈ సమస్యను ఇప్పటికైనా పరిష్కారం చేయాలని కోరుకుంటున్నానని సమస్య పరిష్కారం కాని యెడల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని కార్మికులు అందరికీ తెలియజేశారు.

## జనసేనపార్టీ నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**తూర్పుగోదావరి, (జనస్వరం) :** నూతన సంవత్సరం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆకులు బుజ్జి, చిక్కం భీముడు, గండి మణికంఠ స్వామి, తాళ్ల రవి తదితరులు ముద్రించిన నూతన సంవత్సరం క్యాలండర్‌ను  జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, అమలాపురం నియోజకవర్గం ఇంఛార్జ్ శెట్టిబత్తుల రాజాబాబు, వివిధ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంఛార్జ్ ల సమక్షంలో ఆవిష్కరించారు.

## మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

### డిమాండ్ చేసిన గుడివాడ జనసేనపార్టీ నాయకులు



**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన గుడివాడ నియోజకవర్గ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ, వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేటికీ గుడివాడ పురపాలక సంఘ ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. వైకాపా పార్టీ నాయకులు టిడిపి నాయకులు ఒకరిపై ఒకరు విమర్శించుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడం సరికాదని ఇప్పటికైనా స్థానిక మంత్రి వర్యులు కొడాలి నాని స్పందించి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గుడివాడ పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ప్రతి వార్డులోని జనసేన పార్టీ తరఫున అభ్యర్థి నిలబెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు అని వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రి స్పందించి గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్, మీరా షరీఫ్, జేమ్స్, ప్రసాద్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

### కోడి పందెలు ముసుగులో

## పేకాట శిబిరాలను అరికట్టాలి

జగ్గయ్యపేట, (జనస్వరం) : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గంలో తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడి పందాల ముసుగులో జరుగుతున్న పేకాట శిబిరాలను అరికట్టాలని జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు ముత్యాల వెంకట శ్రీనివాసరావు మరియు కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి సంప్రదాయ ఆట కోడి పందాలను వ్యతిరేకించడం లేదని కానీ ఈ కోడిపందాల ముసుగులో అధికార పార్టీ వారి అండతో పేకాట శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని మరి వీటి వలన అనేక మంది అప్పుల పాలు అవటమే కాకుండా ఆత్మహత్యలకు కూడా దారి తీస్తుందని, తక్షణమే ఈ పేకాట శిబిరాల్ని అరికట్టవలసిందిగా జగ్గయ్యపేట పట్టణ, రురల్ పోలీస్ వారిని జనసేన పార్టీ తరువున కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, నాగేశ్వరరావు, రాం, గోపి తదితరులు పాల్గొన్నారు.



### జనసేనపార్టీ ఆధ్వర్యంలో

## ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ "ఆహార నిధి"

**విశాఖపట్నం, (జనస్వరం) :** ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ "ఆహార నిధి" కార్యక్రమం జనసేనపార్టీ దక్షిణ నియోజకవర్గ నాయకులు గోపిక్రిష ఆధ్వర్యంలో KGH OP గేట్ నందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వీరాభిమాని, జనసేన కార్యకర్త అయిన మచ్చ రాజు చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమము GK ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ముఖ్య అతిథులుగా GVMC ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత, జనసేన జిల్లా నాయకులు పి.శివ ప్రసాద్ రెడ్డి, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో జనసేన సంస్థాగత నిర్మాణానికి సీనియర్ నాయకులతో త్రిసభ్య కమిటీ

**అమరావతి, (జనస్వరం) :** ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలలో  జనసేనను బలోపేతం చేయడానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చర్యలు చేపట్టారు. ముందుగా పార్టీలో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కమిటీల నిర్మాణం పూర్తి చేసి ఆ తరువాత విస్తృతంగా పర్యటించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పార్టీలోని ముగ్గురు సీనియర్ నాయకులతో ఒక త్రిసభ్య కమిటీని నియమించారు. ఈ కమిటీలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అర్హాన్ ఖాన్, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్ సభ్యులుగా ఉంటారు. తొలుత జిల్లా కమిటీలు, ఆ తరువాత మండల, గ్రామ కమిటీల నిర్మాణం పూర్తయ్యేవిధంగా ఈ కమిటీ చర్యలు చేపడుతుంది. పార్టీ అధ్యక్షుల సూచనల మేరకు ఈ త్రిసభ్య కమిటీ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేస్తుంది.

### నర్సీపట్నం జనసేనపార్టీ ఆధ్వర్యంలో

# నిరాశ్రయుల ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**నర్సీపట్నం, (జనస్వరం) :** నర్సీపట్నం, పెద్ద బొడ్డేపల్లి నిరాశ్రయుల ఆశ్రమంలో దాతలు పూడి స్వామినాయుడు కుటుంబం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం జనసేన ఇంఛార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర చేతుల మీదుగా నిరాశ్రయులకు ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ  చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పిలిచినందుకు ఈ కార్యక్రమం చేపట్టినటువంటి వారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి నియోజకవర్గంలో ఉన్నటువంటి నాలుగు మండలాలతో పాటుగా నర్సీపట్నం టౌన్లో కూడా రిటైర్డ్ ఉద్యోగులు, అత్యంత సేవాభావం కలిగిన వ్యక్తులు అందరికీ కూడా జనసేన పార్టీ తరఫున ముఖ్యంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పేద ప్రజలకు సేవ చేయడంలో పేదల పక్షాన నిలబడి ఉన్నటువంటి సంఘ సేవకులు ప్రతి గ్రామంలో ఉన్నటువంటి రిటైర్డ్ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంతో పాటుగా ప్రజా సమస్యలపై అవగాహన కల్పిస్తున్న వారందరినీ కూడా స్వయంగా వెళ్లి వారి ఆలోచనలతో ముందుకు తీసుకువెళ్తామని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తాత బాబు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఉన్నటువంటి దాతలు, సేవాభావం కలిగిన వ్యాపారస్తులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. రిటైర్డ్ టీచర్ స్వామి నాయుడు కుటుంబ సభ్యులు మాట్లా డుతూ తన స్వగ్రామమైనటువంటి చెట్టుపల్లి గ్రామంలో వయోవృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నామని అంతేకాకుండా సమీపంలో ఉన్నటువంటి పెద్ద బొడ్డేపల్లి నిరాశ్రయులు ఆశ్రమంలో పంపిణీ చేయడం వీటితో పాటుగా గుడి ముందు యాచించే యాచకులకు కూడా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామీణ అధ్య క్షుడు ఊది చక్రవర్తి, మున్సిపాలిటీ నాయకులు తాతబాబు, నాతవరం నాయకులు వెంకటరమణ, రాజన్న, నూకన్న తదితరులు పాల్గొన్నారు.



## "ఆకలితో ఉన్న వారికి భోజనం" అనే కార్యక్రమం ఏర్పాటు చేసిన PJAR చారిటబుల్ ట్రస్ట్

**విశాఖపట్నం, (జనస్వరం) :** ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయానికై పేద ప్రజల ఆకలి నింపే ప్రయత్నంగా "ఆకలితో ఉన్న వారికి భోజనం" అనే కార్యక్రమాన్ని PJAR చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోపాలపట్నం రైల్వే స్టేషన్ నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి భక్తులకు ప్రతి శనివారం నిత్య అన్నదానం చేయడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ జనాసేన నాయకులు పెత కంశెట్టి శ్యామ్ సుధాకర్, జనసైనికులు ప్రకాష్, బంగార్రాజు, మైఖెల్, ప్రేమ్, చింటు, ట్రస్ట్ సభ్యులు మాలిక్ తదితరులు పాల్గొన్నారు.